# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**తేది: 29.08.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో వ్యవహారిక భాషా ఉద్యమకారుడు రావు బహదూర్ గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని వర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సభకు ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ... తెలుగు భాష జీవద్భాష అని, ఉత్తమ సామాజిక, భాషా విలువలతో కూడిన సాహిత్యం తెలుగు భాష గొప్పతనాన్ని లోకానికి చాటి చెప్పిందని అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు భాషకు చేసిన ఎనలేని సేవలను ఆయన కొనియాడారు. గిడుగు వెంకట రామమూర్తి రాసిన "ఏ మెమోరాండం ఆఫ్ మోడరన్ తెలుగు" వ్యవహారిక భాషకు రాజపత్రం వంటిదని అన్నారు.

విశ్వవిద్యాలయ కులసచివులు డా. ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి వ్యవహారిక భాషా ఉద్యమ నేపథ్యాన్ని వివరించారు. ఈ సభలో విద్యావిషయక పీఠాధ్యక్షులు ఆచార్య అక్యుటర్ బాబు, తులనాత్మక భాషా అధ్యయన పీఠాధ్యక్షులు ఆచార్య శివకుమార్, ఆచార్య అరవింద్, ఆచార్య ఎం.ఎన్.వెంకటేశ, ఆచార్య కేశవమూర్తి భాషా ప్రశస్తిని గురించి ప్రసంగించారు. వర్సిటీ ప్రజాసంబంధాల అధికారి డా.పి.మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మాతృభాష నేర్చుకున్న వారికి ఇతర భాషలు సులభంగా పట్టుబడతాయని తెలిపారు. ఈ సభకు తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కిన్నెర శ్రీదేవి సంచాలకులు గాను, డా.ఎస్.చిన్నరెడ్డయ్య సభాధ్యక్షులుగాను వ్యవహరించగా.. డా.వి.పళని వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు భాషాభిమానులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


భాషా దినోత్స
పంతులు జన్మదినోత్సవ పురస్క
: ఆచార్య
ద్రావిడ విశ్వవిద్యాలయం
-2022
: భాషా భవనం




స్వాగతం
సుస్వాగతం
DRAVIDIAN UNIVERSITY
ఉపాధ్యక్షులు ద్రావిడ విశ్వవిద్యాలయం
ఆచార్య కె. శ్రీదేవి
రిజిస్ట్రార్
తెలుగు శాఖాధ్యక్షులు

